5

# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...



## యధాతథంగా పాతపన్ను విధానం

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 354 బుధవారం 5 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఎస్సీ వర్గీకరణ అమలుకు కట్టుబడి ఉన్నాం

- ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన
- కమిషన్ నివేదిక మేరకు రిజర్వేషన్ల అమలు
- తనజీవితంలో చరిత్రలో నిలిచిచిపోయే రోజు
- అసెంబ్లీలో ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్, ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త):
ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కోర్టు తీర్పు అమలు కోసం ఏకసభ్య కమిషన్ వేశామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిషన్ సిఫారసు చేసింది. కమిషన్ పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించింది. నేరుగా ప్రజలను కలుసుకుని విజ్ఞప్తులు సేకరించింది. మరికొందరు కమిషన్‌కు ఆన్‌లైన్ ద్వారా విజ్ఞప్తులు అందించారు. 82 రోజుల్లో కమిషన్ తన నివేదికను అందించింది. 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను 3 గ్రూపులకు పంచుతూ కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను గ్రూప్-1, 2, 3గా వర్గీకరించాలని కమిషన్ సిఫారసు చేసింది.గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ (జనాభా 3.288 శాతం), గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9శాతం రిజర్వేషన్ (జనాభా 62.74 శాతం), గ్రూప్-3లోని 26 ఉప కులాలకు 5శాతం రిజర్వేషన్ (జనాభా 33.963శాతం) కల్పించాలని వర్గీకరణ కమిషన్ తన నివేదికలో పేర్కొంది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీ వర్గీకరణ, కులగణన.. నా రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన అంశాలు. నా రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా గుర్తుండి పోతుందని సిఎం రేవంత్ అన్నారు.మిగతా 2లో...

# కులగణనకు కేబినేట్ ఆమోదం

- అన్ని రాష్ట్రాల్లో ఈ డిమాండ్ వస్తుందని వెల్లడి
- ఫిరాయింపుదారులకు నోటీసులు రొటీన్ ప్రాసెస్
- కేటినేట్ భేటీలో సిఎం రేవంత్ రెడ్డి కామెంట్స్





హైదరాబాద్, ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అవడం హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. ఫిరాయింపు మీద లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తాజాగా ఈ వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రొసీజర్‌లో భాగంగానే ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలిపారు. సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా క్యాబినేట్ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఈ రోజు దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారుమిగతా 2లో...

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

- వెతికి పట్టుకుని మరీ దేశందాటిస్తున్న ట్రంప్
- మిలిటరీ విమానంలో పలువురు భారతీయుల తరలింపు



వాషింగ్టన్ ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త):
అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు.
మిగతాది 2లో...

# పేదరిక నిర్మూలనే ఎన్డీయే లక్ష్యం



## రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ లో ప్రధాని మోదీ

- గతంలో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలు
- చేరేవిరాష్ట్రపతి ప్రసంగం ఆత్మవిశ్వాసం నింపిందీ
- గత ప్రభుత్వాలపై విమర్శనాస్త్రాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త):
రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. నా ప్రభుత్వాన్ని మూడోసారి కూడా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానంటూ మోదీ తన ప్రసంగం ప్రారంభించారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయమనిచెప్పారు. వికసిత్ భారత్ సాధనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గత యూపీఏ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. "గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ నినాదాలు మాత్రమే ఇచ్చాయి. మేం గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం.

మిగతా 2లో

# పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎలకు నోటీసులు

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు



2లో.

# ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ సానుకూలం

- వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్న కేటీఆర్
- 2001 నుంచి తమ పార్టీ ఎస్సీ వర్గీకరణపై స్పష్టతతోనే ఉందని వెల్లడి
- బీసీల విషయంలో ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ శాసనసభ నుంచి వాకౌట్



2లో.

# బీఆర్ఎస్ పార్టీ విప్‌లుగా కె.పి. వివేకానంద, సత్యవతి రాథోడ్

- శాసన సభలో విప్‌గా కె.పి. వివేకానంద గౌడ్
- మండలిలో విప్‌గా సత్యవతి రాథోడ్
- సభాపతికి నియామక పత్రాలు అందజేత





2లో.

# పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఏలకు నోటీసులు

## సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త): పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్ తగిలింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ ఈ వ్యవహారం ముందుకు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంలో పిటిషన్ వేసింది. మొదట తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఆ తరువాత మరొక ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్. అయితే వీటన్నింటినీ కలిపి ఒకేసారి విచారణ చేస్తామంటూ.. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు ఈనెల 10కి వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కూడా కోరింది బీఆర్ఎస్. దీనిపై స్పందించిన స్పీకర్.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా సమాధానాలు చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

(మొదటి పేజి తరువాయి)

అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు.అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరిగిన చర్చల సందర్భంగా ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.

# కులగణనకు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

ఈ నిర్ణయంతో ప్రధాని మీద ఒత్తిడి పెరుగుతుందన్నారు. అన్ని రాష్ట్రాల్లో కులగణన చేయాలనే డిమాండ్ రానుందన్నారు. భవిషత్తులో ఈ రోజు తాము ప్రవేశపెట్టే డాక్యుమెంట్ రిఫరెన్స్ తీసుకోవాలన్నారు. 2011 జనాభా లెక్కల తర్వాత మళ్లీ తామే చేశామన్నారు. 2014 లెక్కలు ఎక్కడ ఉన్నాయో చేసిన వాళ్లే చెప్పాలన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణన చేయడం లేదన్నారు. కులగణన వల్ల 76 శాతం బీసీ, ఎస్సీ, మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. కులగణన చేసి చరిత్ర సృష్టించామన్నారు. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత లేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. బీఆర్ఎస్‌ను తాము పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా అని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల మీదా ఆయన రియాక్ట్ అయ్యారు. కోర్టు ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ డెసిషన్ తీసుకుంటుందని పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ విప్‌లుగా

# సత్యవతిరాథోడ్, కేపీ వివేకానంద్

### ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీగా మళ్లీ సత్యవతి.?



హైదరాబాద్, ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ విప్‌లుగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌లు నియమితులయ్యారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ వారికి ఈ బాధ్యతలు అప్పగించారు. వారి నియామక పత్రాలను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మంగళవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ.. తనను విప్‌గా ప్రకటించి కేసీఆర్ తనపై మరింత బాధ్యత పెంచారన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కేసీఆర్, కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు పూర్తి నిబద్ధతతో బాధ్యతలు నిర్వర్తిస్తానని, ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని, పార్టీ అభివృద్ధికి, ప్రజల ఆంకాక్షలు నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఇక మరోనెల రోజుల్లో సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీ పదవీ కాలం ముగుస్తున్న నేప?థ్యంలో ఆమెను విప్‌గా ఎంపిక చేయడంతో ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా మళ్లీ ఆమెనే నియమించనున్నట్లు తెలుస్తోంది.

# ఎస్సీ వర్గీకరణ అమలుకు కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఎందరో ముఖ్యమంత్రులకు రాని అవకాశం నాకు వచ్చింది. చాలా రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఓటు బ్యాంకుగా చూశాయి తప్ప.. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ప్రయత్నం చేయలేదు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం ద్వారా సమాజంలో తరతరాలుగా నిర్లక్ష్యానికి, దోపిడీకి గురైన వారికి న్యాయం చేయాలని సంకల్పించాం. వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరుతున్నా అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 30, 40 ఏళ్ల నాటి ఆకాంక్ష నేడు సాకారం అవుతోందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల కొందరిలో భయం, అభద్రతాభావం కలుగుతోంది. వర్గీకరణ వల్ల ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదు. అంటరానితనం అనేది ప్రపంచం అంతటా ఉంది. ఎంత చదువుకున్నా.. ఎంత ఎదిగినా.. ఎక్కడో ఒకచోట వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుంది. గాంధీజీ, అంబేద్కర్ వంటి మహనీయులకు కూడా వివక్ష తప్పలేదు. సామాజిక న్యాయం ఎక్కువగా కల్పించింది కాంగ్రెస్ పార్టీయే. 50 ఏళ్ల క్రితమే దళితనేత దామోదరం సంజీవయ్యను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంను చేసింది కాంగ్రెస్ పార్టీ. జగ్జీవన్‌రామ్, దామోదరం సంజీవయ్య వంటి వారికి ఉన్నత పదవులు ఇచ్చింది. సామాజిక ఫలాలు అందరికీ అందాలనేది కాంగ్రెస్ పార్టీ తపన. ఎస్సీ వర్గీకరణ నిర్ణయం రాజకీయ కారణాలతో తీసుకోలేదు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి తీసుకున్న నిర్ణయం ఇది. ప్రభుత్వానికి సంబంధం లేకుడా కమిషన్ అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఉంటుందని ఏఐసీసీ ఎప్పుడో చెప్పిందని పేర్కొన్నారు. 30 ఏండ్ల ఉద్యమానికి ఈ రోజు పరిష్కారం దొరికిందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ రిపోర్ట్ పై అసెంబ్లీలో తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన.. వర్గీకరణ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు. సామాజిక న్యాయం అంబేద్కర్ కల అని చెప్పారు. ఇది మా ఏండ్ల నాటి కల అని అన్నారు. దేశంలో ఎస్సీలను ఏనాడు మనుషులుగా చూడలేదన్నారు. ఓ దళితున్ని పార్టీ అధ్యక్షుడిగా చేసింది కాంగ్రెస్ పార్టీనే అని కొనియాడారు.

# పేదరిక నిర్మూలనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. నా ప్రభుత్వాన్ని మూడోసారి కూడా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానంటూ మోదీ తన ప్రసంగం ప్రారంభించారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయమనిచెప్పారు. వికసిత్ భారత్ సాధనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గత యూపీఏ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. "గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ నినాదాలు మాత్రమే ఇచ్చాయి. మేం గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం.

కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టి సారించారు. మేం ప్రతి ఇంటికీ మంచి నీరు అందించడంపై దృష్టి సారించాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం. కొందరు నేతలు కేవలం పేదలతో ఫొటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తుంటారు... పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతుంటే అదే నేతలు విసుగ్గా ముఖం పెడతారు. అప్పట్లో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలే చేరుతున్నాయని ఓ ప్రధాని వాపోయారు. గతంలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే పరిస్థితి! కానీ ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి చేరుతోంది. నగదు బదిలీ (డీబీటీ) ద్వారా నేరుగా ప్రజలకే సొమ్ము చేరుతోంది. ప్రజల సొమ్ము ప్రజల చేతికే అనేది మా నినాదం. డిజిటల్ టెక్నాలజీ ద్వారా పారదర్శకత పెంచాం. 10 కోట్ల నకిలీ బ్యాంకు ఖాతాలను గుర్తించి తొలగించాం. చమురులో ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో లక్షల కోట్ల అవినీతి అంటూ రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు లేవు. కొందరు శీష్ మహల్ నిర్మాణం కోసం అవినీతికి పాల్పడతారు. ఎన్డీయే ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించింది. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడం వల్ల ప్రజలు లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన ఔషధి కేంద్రాల ఏర్పాటు వల్ల రోగులకు ఎంతో మేలు జరిగింది. ప్రజలకు రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చాం. మేం అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది... మేం వచ్చాక ఎల్ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. ఎల్ఈడీ బల్బులను ప్రభుత్వం పంపిణీ చేయడం ద్వారా ప్రజలకు రూ.20 వేల కోట్లు ఆదా అయ్యాయి. గతంలో న్యూస్ పేపర్ల చూస్తే అవినీతి వార్తలు ఉండేవి... మా హయంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించడంలేదు. ప్రజల డబ్బును దేశాభివృద్ధికి వినియోగిస్తున్నాం. వరల్డ్ గేమింగ్ క్యాపిటల్ గా భారత్ రూపుదిద్దుకుంటోంది. మా పాలన బాగుండడం వల్లే మళ్లీ మళ్లీ గెలుస్తున్నాం. హర్యానాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం... మహారాష్ట్రలోనూ అధికారం నిలబెట్టుకున్నాం" అని మోదీ వివరించారు.

# ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ సానుకూలం

**వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్న కేటీఆర్**

**2001 నుంచి తమ పార్టీ ఎస్సీ వర్గీకరణపై స్పష్టతతోనే ఉందని వెల్లడి**

**బీసీల విషయంలో ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ శాసనసభ నుంచి వాకౌట్**



హైదరాబాద్, ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త): ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీ సానుకూలంగా ఉందని, ప్రభుత్వం నిర్ణయాన్ని తాము సమర్థిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ అంశంపై ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వర్గీకరణకు మద్దతు తెలుపుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని ఆయన వెల్లడించారు. 2001 సంవత్సరం నుంచి తమ పార్టీ ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన వైఖరితోనే ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరొక అస్థిత్వ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న మంద కృష్ణ మాదిగను గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. వర్గీకరణ కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్, టీఎమ్మార్పీఎస్, ఇతర సంఘాలకు కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా ఉన్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఉన్న నిజాయతీని గుర్తించాం కాబట్టే ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మద్దతు ఇచ్చామని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాటంలో అమరులైన కుటుంబాలను కేసీఆర్ ఆదుకున్నారని తెలిపారు.

శాసనసభ నుండి బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్

బీసీల విషయంలో ప్రభుత్వ వైఖరి సరికాదంటూ బీఆర్ఎస్ శాసనసభ నుంచి వాకౌట్ చేసింది. బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

## తెలంగాణ సచివాలయానికి బాంబు బెదిరింపు

**మూడ్రోజులుగా బెదిరింపు కాల్స్**

**తనిఖీలు నిర్వహించి బాంబు లేదని గుర్తించిన పోలీసులు**

**నిందితుడిని అదుపులోకి పోలీసులు**



తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. మూడు రోజులుగా గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. బెదిరింపు కాల్స్ నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించగా ఎక్కడా బాంబు లేదని తేల్చారు. ఈ ఫోన్ కాల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయో గుర్తించిన పోలీసులు, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బెదిరింపు ఫోన్ కాల్స్ ఎందుకు చేశాడనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు మూడు రోజులుగా ఫోన్ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడిని సయ్యద్ మీర్ మొహమూద్ అలీ (22)గా గుర్తించారు. ఎస్పీఎఫ్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమం

హైదరాబాద్,ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్రంలో టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమమైంది. ఈ ఫలితాల విడుదలకు అడ్డుగా ఉన్న రెండు కేసులను సుప్రీంకోర్టు కొట్టేసింది. దీంతో వచ్చే 10, 12 రోజుల్లోనే గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను విడుదలకానున్నాయి. ఈ మేరకు టీజీపీఎస్సీ కసరత్తు చేస్తుంది. జీవో 29ను సవాలు చేయడంతోపాటు వికలాంగుల రిజర్వేషన్ అంశాలపై పలువురు గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దానిపై టీజీపీఎస్సీ కేవియట్ పిటిషన్ దాఖలు చేయగా.. ఇటీవల అత్యున్న ధర్మాసనం విచారణ జరిపి అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసింది. దీంతో గ్రూప్ 1 ఫలితాల విడుదలకు అన్ని అడ్డంకులు తొలగినట్లైంది. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఐసెట్ 2025 నోటిఫికేషన్ మార్చి 6న విడుదల కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదల తర్వాత మార్చి 10 నుంచి దరఖాస్తులు స్వీకరన చేపడతారు. టీజీ ఐసెట్ సెట్ కమిటీ సమావేశాన్ని సోమవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించగా.. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఐసెట్‌కు మే 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక ఐసెట్ పరీక్షలు జూన్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్‌లో జరగనున్నాయి. 2025-26 విద్యా సంవత్సరానికి ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ పీజీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న విడుదల చేసేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. మార్చి 17నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం అవుతాయి. సోమవారం కూకట్‌పల్లిలోని జేఎన్టీయూలో నిర్వహించిన సెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా పీజీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఏ అరుణకుమారి, కో కన్వీనర్ ప్రొఫెసర్ బీ రవీంద్రారెడ్డి పీజీఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు.

జర్నలిస్ట్ వార్త
TELTEL/2023/87607
బుధవారం 5 ఫిబ్రవరి 2025

# మల్లన్న దేవాలయంలో తేలని ఖర్చుల వివరాలు

**- ఆలయ ఆవరణంలో ప్రశ్నార్ధకమైన ప్రచారం - ఖర్చుల వివరాలు వెల్లడిస్తే సమస్య ఏంటి?**





ఐనవోలు/ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త): కాకతీయుల కాలం నాటి పురాతనమైన ఐనవోలు మల్లన్న దేవాలయానికి భక్తులు లక్షల్లో పాల్గొంటారు. వచ్చిన భక్తులు వారి వారి భక్తిని ప్రదర్శించుకుని స్వామి వారికి విధిగా మొక్కులు చెల్లిస్తారు. స్వామి వారికి లెక్కలేనంతగా కానుకలు సమర్పిస్తారు. అందుకు నిదర్శనంగా ఎండోమెంట్ అధికారి ఆధ్వర్యంలో ప్రతీ 3 నెలలకు ఒకసారి ఆదాయాన్ని లెక్కిస్తారు. ఈ క్రమంలో ఎప్పుడు లెక్కించిన వచ్చే ఆదాయం లక్షలు దాటి కోట్లకు చేరుతుంది. అలాంటి భక్తులకు చెప్పుకోదగ్గ సౌకర్యాలు ఏర్పాటు చేసిన సందర్భాలు లేవన్న వాదన ఆలయ సమీపంలో వినిపిస్తోంది. కోరిన కోర్కెలు తీర్చే మల్లన్న స్వామి దేవాలయంలో ఏదైనా అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే ప్రతీది ప్రభుత్వమా? లేక దాతలా చేయించాల్సిందే. లేదంటే చెప్పుకోవడానికి ఏమీ ఉండదని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. దేవాలయానికి, భక్తులకు కాకపోయినా ఈఓ కార్యాలయానికి మాత్రం కోటి రూపాయలు దేవాలయ ఆదాయం వెచ్చించి విలాసవంతమైన నిర్మాణం పూర్తి చేసుకుని సుఖాలను అనుభవిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

## మల్లన్న ఆదాయం దారి మళ్లిస్తున్నారు



ఐలోని మల్లన్న దేవాలయంలో హుండీ ఆదాయం లెక్కించిన ప్రతిసారి ఈఓ వివరాలను వెల్లడిస్తారు. ప్రతిసారి పాడిందే పాటగా ఒకే తీరు వ్యక్తపరుస్తారు. లెక్కించిన హుండీ ఆదాయం, వివిధ టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం కలిపి మొత్తం ఆదాయాన్ని వివరిస్తారు. ఆదాయం సంగతి ఒకే ఏ క్రమంలో ఎంత ఆదాయం వచ్చింది, లెక్కించిన ప్రతిసారి ఆదాయం వివరాలతో పాటు ఖర్చుల వివరాలు ఎందుకు వెల్లడించడం లేదన్న వాదన ఆలయ పరిసరాల్లో కొంతకాలంగా ప్రచారం సాగుతోంది. ఇలా ప్రతిసారి ఇదే పద్ధతిలో లెక్కను వెల్లడించడం అలవాటుగా మారి పోయింది. ఆదాయంతో పాటు ఖర్చుల వివరాలు తేలకపోవడంతో మల్లన్న స్వామి ఆదాయం దారి మళ్లిస్తున్నారన్న అనుమానాలు ప్రశ్నార్థకంగా ప్రచారం జరుగుతున్నాయి. ఇలా అనేకులు అనుమానిస్తున్న క్రమంలో ఖర్చుల వివరాలు వెల్లడిస్తే దేవాలయ నిర్వాహకులకు వచ్చే నష్టమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇట్టి విషయమై గత కొద్ది రోజులుగా జరుగుతున్న ప్రచారంలో భాగంగా ఎవ్వరు పట్టింపు లేని విధంగా వ్యవహరించడంతో ఉన్నతాధికారులతో పాటు ప్రజా ప్రతినిధులపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఖర్చుల వివరాలు వెల్లడించనున్నారా? వేచి చూడాల్సిందే మరి..

# విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండిచేయి

- **విద్యారంగాన్ని ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు**
- **ప్రవేశపెట్టిన బడ్జెట్ తో సమస్యలు తీరవు**
- **తప్పనిసరిగా 10 శాతం బడ్జెట్ విడుదల చేయాలి**
- **ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**




వర్ధన్నపేట/ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త): కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశవ్యాప్తంగా విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపిందని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ మండిపడ్డారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణంలోని వరంగల్ ఖమ్మం రహదారిపై ఎస్ఎఫ్ఐ వర్ధన్నపేట మండల కార్యదర్శి ఇస్లావత్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 - 26 బడ్జెట్ లో విద్యా రంగానికి మొండి చేయి చూపిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు, ప్రైవేట్ శక్తులకు ధారాధత్తం చేస్తూ మోడీ ప్రభుత్వం విద్యారంగాన్నీ కార్పొరేటీకరణకు, ప్రైవేటీకరణకు అడుగులు వేసే విధంగా కుట్రలు పన్నుతుందని పేర్కొన్నారు. కొఠారి కమిషన్ ద్వారా 10 శాతం నిధులు కేంద్రం విద్యారంగానికి కేటాయించాలి అలాంటిది మోడీ ప్రభుత్వం 10 శాతం నిధులు కేటాయించకుండా విద్యారంగాన్ని వెనక్కి నెట్టి వేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. విద్యారంగానికి కేవలం 1,28,650 కోట్లు కేటాయించడం ద్వారా విద్యారంగ పరంగా ఇప్పటికే దేశంలో పాఠశాలలకు నిధుల కొరత తీవ్రంగా వేధిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల విద్యకు రూపాయలు 78,572 కోట్లు నిధులు ఇవ్వడం సరికాదన్నారు. దీనివలన విద్యారంగంలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు ఎలా అందిస్తారని ప్రశ్నించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించే బడ్జెట్ ఇది కాదని, కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా ఈ బడ్జెట్ ఉందని చెప్పారు. ఇప్పటికైనా విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలని అన్నారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివ, సాయి, రామ్ చరణ్, అఖిల్, వంశీ, సాంబరాజు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ళకోసం రోడ్డు ఎక్కిన కిష్టయ్య బంజర్ గ్రామ ప్రజలు



కల్లూరు/ఫిబ్రవరి4(జర్నలిస్ట్ వార్త):
నీళ్ళకోసం కిష్టయ్య బంజర్ గ్రామ ప్రజలు మంగళవారం రోడ్డు ఎక్కరూ,కల్లూరు మండలం పరిధిలో గల కిష్టయ్య బంజర గ్రామ ఎస్సీ కాలనీలో గత కొన్ని రోజులు నుంచి నీళు రాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కాలనీ వాసులు .కనీసం హ్యాండ్ బోర్లు, నీటి బావులు లేక నీళ్లు ఎక్కడి నుంచి తెచ్చుకోవాలి తెలియక నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఎస్సీ కాలనీవాసులు. స్పెషల్ ఆఫీసర్లుకు, పంచాయతీ కార్యదర్శి కి పలు మార్లు విన్నవించు కున్న ప్రయోజనం లేక ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్టు యస్సి కాలనీ వాసులు తెలియ చేసారు. గతం లో ఇంచార్జ్ సెక్రెటరీ కి నీటి సమస్య గురించి విన్నవించు కోగా వారు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి...
కిష్టయ్య బంజర గ్రామ పంచాయతీలో నిధులు ఏమీ లేవు నేనేమీ చేయలేని పరిస్థితి అని ఇన్చార్జి సెక్రెటరీ తెలియజేశారు. కిష్టయ్య బంజర గ్రామానికి నీటి సమస్యల తీర్చాలని గ్రామస్తులు ప్రతి ఒక్కరు ఖాళీ బిందెలతో గ్రామం లో రోడ్డు పైన నిరసన వ్యక్తం చేపట్టారు. ఈ కార్యక్రమం లో
పెరమాలపల్లి రమేష్,పెరమాలపల్లి దాసు, వాడపల్లి లేనిన్,వాడపల్లి మహేష్, సురేషు, కాశిమల్ల ప్రవీణ్ జంగం మారయ్య,వాడపల్లి ఝాన్సీ, రజిని పెరుమాళ్ళపలి సుశీల,రాంబాబు, కృష్ణ, వాడపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# 2 ఎంపీటీసీ స్థానాలను కేటాయించాలని ఎంపీడీవో కు వినతి




పెద్దకొత్తపల్లి. 4 ఫిబ్రవరి (జర్నలిస్ట్ వార్త ) పెద్ద కార్పాముల గ్రామానికి రెండు ఎంపీటీసీ స్థానాలను కేటాయించాలని మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ శివ ఆధ్వర్యంలో ఎంపీడీవో నాగేంద్రానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండలం లో అత్యధిక జనాభా కలిగిన గ్రామాలల్లో పెద్ద కార్పాముల గ్రామం ఒకటని, 5000 పై చిలుకు జనాభా, 4000 కు పైగా ఓటర్లను కలిగిన గ్రామ పంచాయతికి కేవలం ఒక ఎంపీటీసీ మాత్రమే గతం లో ఉన్నారని, కాబట్టి పెరిగిన జనాభాను దృష్టిలో ఉంచుకొని గ్రామానికి అదనంగా ఇంకో ఎంపీటీసీ ని కేటాయించాలని లెకలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా మండల ఉపాధ్యక్షులు గుండాల శివ, ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షులు బంటుపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.



# తల్లాడ లో తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు



తల్లాడ/ఫిబ్రవరి4(జర్నలిస్ట్/వార్త):
తల్లాడ పట్టణంలోని స్థానిక పంచాయితీ కాంప్లెక్స్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు మంగళవారం జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో యుగంధర్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. యుగంధర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు నేనున్నానని అండగా భరోసా కల్పించిన వ్యక్తి అని తండ్రి చూపిన బాటని ఎంచుకొని తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన కార్యక్రమాలకి దగ్గర ఉండి చూసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందిస్తున్నారని చెప్పడం జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యువతరం కాంగ్రెస్ పార్టీలో తుమ్మల యుగంధర,కి ఎంతో మంచి పేరు ఉందని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, అభిమాన కార్యకర్తల పాల్గొన్నారు.ం

# ఓటర్ జాబితా లో అభ్యంతరాలు లేవు

**- కల్లూరు ఎంపీడీఓ చంద్రశేఖర్.**



కల్లూరు/ఫిబ్రవరి4(జర్నలిస్ట్ వార్త): ఓటర్ జాబితా లో అభ్యంతరాలు లేవని కల్లూరు ఎంపీడీఓ చంద్రశేఖర్ అన్నారు. కల్లూరు మండలం పరిషత్ కార్యలయం లో మంగళవారం వివిధ రాజకీయ పార్టీ నేతలతో ఎంపీడీఓచంద్రశేఖర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన ఓటర్ల జాబితాలలో అభ్యంతరాలుతెలియ చెయ్యాలి అని అన్ని పంచాయితీ కార్యలయాల లో నోటిస్ లు ఇచ్చి వివరణ కోరగా. జాబితా పరిశీలన చేసిన నాయకులు ఓటర్ జాబితాలలో ఎటువంటి అభ్యంతరాలు లేవన్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండలం తహసీల్దార్ పులి సంబశివుడు,కల్లూరు ఎస్సై డీ హరిత పలు పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి విగ్రహానికి భూమి పూజ

**- జక్కంపూడి కిషోర్**



తల్లాడ/ఫిబ్రవరి4(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామలో,జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో మంగళవారం ,జక్కంపూడి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించుటకు జక్కంపూడి కిషోర్ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం జోసెఫ్, స్కూల్ టీచర్స్ ,బిల్లుపాడు గ్రామ పెద్దలు సామినేని రామ అప్పారావు, రాందాస్, జక్కంపూడి రమేష్ , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త): రాబోయే వేసవి కాలం దృశ్య ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్పీడీసీఎల్, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ అధికారులతో నిరంతర విద్యుత్ సరఫరాకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, అందులో భాగంగా మహాత్మా గాంధీ ఆసుపత్రిలోని జనరేటర్లను ఎప్పటికప్పుడు ఆటోమోడ్ లో ఉంచుతూ, సక్రమంగా పనిచేసే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ సికేఎం ప్రసూతి ఆసుపత్రి, ప్రాంతీయ కంటి ఆసుపత్రుల జనరేటర్లను మ్యానువల్ నుండి ఆటో మోడ్ లో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికి తోడుగా ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ ఎస్సీ మధుసూదన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, పర్యవేక్షకులు కిషోర్, పద్మావతి, ఆర్ఎంఓలు మురళి, వంశీ ప్రియ, సత్యజిత్ రే తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంగతేంటి?

**- నిరుద్యోగ యువతకు స్పష్టత లేదు**
**- సబ్సిడీ రుణాలకోసం ఎస్సీల ఎదురుచూపు**

**వరంగల్/ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త):**
వరగల్ జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం గ్రామీణ ప్రాంతాల వారీగా యువకులు ఎదురుచూస్తూనే ఉన్నారు. గతంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన కోసం ఒక లక్ష రూపాయల రుణం నుంచి దాదాపు 8 లక్షల రుణాలను అందించే దిశగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేవారు. ఇలా రుణాలు అందించి చేయూతనివ్వడంతో ఉద్యోగాలు సాధించుకోలేని కొంతమంది యువతి యువకులు సమయం వృధా చేయకుండా ఏదో ఒక వ్యాపార ప్రయత్నాలు చేసుకునేవారు. సంవత్సరానికి ఒకసారి కొంతమందికి అవకాశం కనిపిస్తూ రుణాలు మంజూరు చేసేవారు. ఈ క్రమంలో సంవత్సరానికి కొంత మంది చొప్పున యువతీ, యువకులు జీవనోపాధి మార్గాలు వేసుకునేవారు. అలా బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ యువతీ యువకులకు ఆర్థిక ఇబ్బందుల నుంచి కాస్త ఊరట లభించేది. ప్రస్తుతం ఎలాంటి ఉపాధి లేక జీవనోపాధి కరువై ఎదురు చూస్తున్న యువతి యువకులు ఇప్పటికీ ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ కి బడ్జెట్ కేటాయించి, రుణాల పంపిణీకి ఇప్పటివరకు కృషి చేసిన దాఖలాలు లేవని తెలుస్తోంది.

### ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదు?

గ్రామీణ ప్రాంతాల్లో యువకులు చెడు వ్యసనాలు, క్రిమినల్ యాక్టివిటీస్ కి లోనవకుండ వారిలో ఉండే క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసిన సంగతి తెలిసిందే. గత కొంతకాలంగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీంతో అనేకమంది యువతి యువకులు ఆట పోటీల్లో పాల్గొని తమ తమ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. అంటే ఉద్యోగ అవకాశాలు లేక, జీవన ఉపాధి కరువై, అనేక మంది యువకులు సమయం వృధా చేస్తూ వివిధ నేరాలకు పాల్పడుతున్నారని గ్రహించిన ప్రభుత్వం వారిని వ్యాపార(బిజినెస్)పరంగా ప్రోత్సహించేందుకు ఎందుకు కృషి చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.




### దళిత బంధు కొంతమందికి మాత్రమే..

రాష్ట్రంలో గత ప్రభుత్వం అధికారంలో యువకులు ఎదురుచూసే కార్పొరేషన్ రుణాలను నిలిపివేసింది. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో భాగంగా అక్కడ ప్రజలతో మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా దళిత బంధు పథకాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. కార్పొరేషన్ ద్వారా దళిత కుటుంబాల్లో కొంత మందికి మాత్రమే వాహనాలు పంపిణీ చేసి ఆ పథకాన్ని వర్తింపజేశారు. దీంతో ఎస్సీ వర్గంలో చాలా మంది అర్హులైన వారు దళిత బంద్ కు ఎంపిక చేయలేదన్న కారణంతో ఆ ప్రభుత్వంపైవిసుగెత్తారు. లేని అత్త కంటే ఉన్న అత్త నయం అన్న చందంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సంవత్సరానికి కొంతమందిని ఎంపిక చేసుకొని కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేవారు. ఉన్న కార్పొరేషన్ లోన్స్ నిలిపివేసి, దళిత బంధు పేరా ప్రజా ప్రతినిధులు వారికి సన్నిహితులుగా ఉండే వారిని ఎంపిక చేసుకొని రాజకీయం చేస్తున్నారని భావించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించే పరిస్థితి చోటు చేసుకుంది. ఈ విధంగా సంక్షేమ పథకాన్ని ప్రవేశపెడుతున్నామని భావించిన గత ప్రభుత్వానికి ఓ అనుభవం కలిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషిచేసిన వారికి యధావిధిగా కార్పొరేషన్ రుణాలు అందించే విధంగా కృషి చేసే అవకాశం ఉందా? అన్న విషయమై ప్రచారం జరుగుతుంది.

### నిరుపేదలకు 3 ఎకరాల భూ పంపిణీ

కార్పొరేషన్ ద్వారా వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాలలో భూమిలేని నిరుపేదలను గుర్తించి భూ పంపిణీ చేసినట్లు కార్పొరేషన్ అధికారి సురేష్ తెలిపారు. భూ పంపిణీ కార్యచరణ సక్రమంగా కొనసాగిందా? లేక అందులోనూ రాజకీయ ప్రభావం ఏర్పడి ప్రజా ప్రతినిధులకు సన్నిహితులైన వారికే వర్తింప చేశారా? అన్న సందిగ్ధం నెలకొంది. కార్పొరేషన్ రుణాలు మళ్లీ ప్రారంభించనున్నారా? జిల్లాలో ఎవరికి భూమి పంపిణీ చేశారోనన్న విషయమై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి - ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం**






**హనుమకొండ/ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త):**
చికిత్సా నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం ప్రతీ రోజు ఎంతమంది వస్తుంటారనే వివరాలను సంబంధిత వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీలో మందులు అందుబాటులో ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు.
అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రతీనెల దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించి, నిర్ధరణ పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షల ద్వారా గుర్తించిన బిపి, షుగర్ పేషెంట్లకు ఉచిత మందుల పంపిణీ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల ద్వారా అందించే విధంగా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు.

### ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల గ్రామాలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తించి టెస్టులు చేయించుకున్నట్లయితే సమస్యను పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. చాలా కేసులలో క్యాన్సర్ అనేది ఆఖరు దశలోనే తెలుస్తుందన్నారు. అప్పుడు ఎవరు ఏమి చేయలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. అందువల్ల క్యాన్సర్ గురించి ప్రజలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సరైన సమయంలో క్యాన్సర్ సంబంధిత వైద్య సేవలు గురించి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించినట్లయితే మంచి ట్రీట్మెంట్ తీసుకొని రికవరీ అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ధూమపానం, మద్యపానం వలన తలెత్తే ఆరోగ్య సమస్యలపైన ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అసంక్రమిత వ్యాధులకు సంబంధించి బీపీ, షుగర్ స్క్రీనింగ్ ప్రక్రియ అనేది చాలా తక్కువ శాతం కనిపిస్తుందన్నారు. నిర్దేశిత లక్ష్యం మార్చి 30 నాటికి 100 శాతం స్క్రీనింగ్ పూర్తి కావాలన్నారు. 30 ఏళ్ల వయసు పైబడిన వారికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఇప్పటివరకు ఎంతమందికి బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించారని విచారించారు. మిగతా వారికి సకాలంలో పరీక్షలను పూర్తి చేయాలన్నారు. బిపి, షుగర్ భారీన పడిన వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. బీపీ, షుగర్ లకు దీర్ఘకాలంగా మందులు వాడాల్సి వస్తుంటుంది, కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న మందులను వారికి ఏఎన్ఎంలు, ఆశాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్, ఇతర అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# మార్చిలోపు ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను పూర్తి చేయాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**



హనుమకొండ/ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త): ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు మార్చి నెలలోపు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జంక్షన్ సుందరీకరణ పనులను కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.
కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలను వేరే చోటకు త్వరగా మార్చాలని, మురుగు నీరు నిలువ తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. సుందరీకరణ పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ త్వరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వెంకటరమణ, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్టీసీ అధికారులు, కూడా అధికారులు పాల్గొన్నారు.

**సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్**
సూరారం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి భాగ్యలక్ష్మి, సరస్వతి మహిళా స్వయం సహాయక సంఘాలకు కేటాయించిన స్థలాన్ని కలెక్టర్ ప్రావిణ్య పరిశీలించారు. ఆ స్థలం యొక్క స్వభావాన్ని, గ్రూపుల ఆర్థిక పరిస్థితిని గ్రూప్ లీడర్లు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట డిఆర్డిఓ శ్రీను, రెడ్ కో డీఎం మహేశ్వర్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, సెర్ప్ డిపిఎం ప్రకాష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తల్లాడ ట్రైనింగ్ ఎస్సైగా భానోతు వెంకటేష్



తల్లాడ/పిబ్రవరి4(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం ,పోలీస్ స్టేషన్లో ట్రైనింగ్ ఎస్సైగా బానోతు వెంకటేష్ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ఖమ్మం నుండి తల్లాడకు శిక్షణ నిమిత్తం రావడం జరిగిందన్నారు. అనంతరం వారికి పలువురు శు భాకాంక్షలు తెలిపారు.

# పులిగుండాల లో వన దర్శిని కార్యక్రమం



కల్లూరు/ఫిబ్రవరి4(జర్నలిస్ట్ వార్త):ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తో కలిసి పులిగుండాల ప్రాజెక్టు ప్రధానోపాధ్యాయురాలు పి నివేదిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సువర్ణ ఐఎఫ్ఎస్. పిసిసిఎఫ్ హెడ్ అఫ్ ది ఫారెస్ట్, బి బీమా నాయక్ ఐఎఫ్ఎస్ సిసిఎఫ్ భద్రాద్రి సర్కిల్, సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఐఎఫ్ఎస్ డీఎఫ్ఓ ఖమ్మం, వి మంజుల డిప్యూటీ సీఎం ఆర్డిఓ సత్తుపల్లి, జి ఉమా ఎఫ్ఆర్ఓ తల్లాడ, ఎఫ్ఆర్ఓ రాంసింగ్ ఫారెస్ట్ సిబ్బంది పాల్గొని అడవులలో ఉండే మొక్కలు జంతువుల గురించి అనేక విషయాలు తెలియపరచి పిల్లలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఫారెస్ట్ సిబ్బంది చెప్పినటువంటి అన్ని విషయాలను తమ నోటు పుస్తకాల్లో నమోదు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఎంఓ రాజశేఖర్, మండల విద్యాశాఖ అధికారి పి నివేదిక విద్యార్థులకు అనేక విషయాలు అడవులు మరియు ప్రకృతి గురించి తెలియజేసి వాటి పరిరక్షణ గురించి వివరంగా చెప్పడం జరిగింది. మన దేశ సంప్రదాయాలు ప్రకృతి యొక్క గొప్పతనాన్ని సవివరంగా చెప్పి పిల్లలకు భవిష్యత్తు లో పర్యావరణ పరిరక్షణ చాలా అవసరమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఆనందంగా గడిపారు.

# అంగరంగ వైభవంగా యుగంధర్ జన్మదిన వేడుక

**- కళాశాల కు విద్యార్థులకు అన్నదానం**
**- రాజకీయాలలో తండ్రిని మించిన తనయునిగా గుర్తింపు**



కల్లూరు/ఫిబ్రవరి4(జర్నలిస్ట్ వార్త): కల్లూరు పట్టణంలోని స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు యుగంధర్ పుట్టినరోజు సందర్భంగా కళాశాలలో మంగళవారం విద్యార్థులకు భోజన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కాలేజీ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పసుమర్తి చంద్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పసుమర్తి చంద్రావు మాట్లాడుతూ ముందుగా డాక్టర్ యుగంధర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు రైతు కుటుంబం నుంచి వచ్చిన తుమ్మల నాగేశ్వరరావు కంటే మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, యుగంధర్ రాబోయే రాజకీయాలలో మంచి నాయకునిగా ఎదగాలని, తండ్రిని మించిన తనయునుగా గుర్తింపు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం మండల కాంగ్రెస్ కార్యకర్తలు, మండల నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి సమక్షంలో పుట్టినరోజు కేకును కట్ చేసి కళాశాల విద్యార్థులకు,ఉపాధ్యాయులకు మిఠాయిలు పంపిణి చేశారు. మండల కాంగ్రెస్ నాయకులందరూ యుగంధర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు,ఏనుగు సత్యంబాబు,భాగం ప్రభాకర్ చౌదరి,పెద్ద బోయిన శ్రీను, ధారా రంగ, మట్టా రామకృష్ణ , నోటి కృష్ణారెడ్డి, బాల, యాస శ్రీకాంత్ , మిమిక్రీ కిషోర్, కనకపుడి జయరాజు, కుంచాల గురవయ్య , యూసూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద అంచుల్లో విద్యుత్ వైర్లు



కల్లూరు/ఫిబ్రవరి4(జర్నలిస్ట్ వార్త): మండలంలో ని పెద్ద కోరుకోండి సబ్ స్టేషన్ పరిధిలో ప్రమాద అంచుల్లో విద్యుత్ వైర్లు వున్నాయి. వ్యవసాయ అవసరాల నిమిత్తం ఇచ్చిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పరిధిలో వెన్న వల్లి, పెద్ద కోరుకొండి రెవెన్యూ సరిహద్దులో విద్యుత్ స్తంభాల నుంచి సుమారు 10, 15 ఎకరాల దూరంలో అక్రమంగా పలు జాయింట్లతో ఉన్న కరెంటు తీగలను చెట్ల మీద, తాటి చెట్ల మీద కర్రలతో కట్టి విద్యుత్ మోటార్ కు విద్యుత్తు సప్లై ఇచ్చి స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు ఈ క్రమంలో స్థానికంగా ఉన్న తాడిచట్లకు వైర్లు కట్టడం వలన తాటి మట్టలు రంపల వలే ఉండి గాలికి, కోతులకు వైర్లు డామేజ్ ఐ తెగి కిందనే ఉన్న వరి పొలాలపై పడటం వలన వరి పొలాల్లో నీళ్లు ఉండటం ద్వారా విద్యుత్ సరఫరా చాలా దూరం వరకు నీటి ద్వారా వెళ్లి స్థానికంగా పనిచేసుకునే రైతులకు,, మేతకు వచ్చిన పశువులకు కరెంటు షాక్ తగిలి ప్రమాదాలు జరిగే పరిస్థితిలో ఉన్నది. ఈ విషయమై చాలాసార్లు స్థానిక లైన్మెన్ శోభనకు తెలిపినా ప్రయోజనం లేకపోయింది.దాటవిశే దిరానిలో సమాధానం చెపుతున్నారని రైతులు వాపోతున్నారు. అతని వల్ల ఏమి జరగదని స్థానిక సబ్స్టేషన్ ఏఈ కి సమాచారం ఇవ్వగా మా లైన్మెన్ పంపిస్తా అని హామీ ఇచ్చినారు. అతను వెళ్లడం వైర్లు కట్ చేయడం మరలా జాయింట్ చేయడం ఇలా చాలా సందర్భాలు జరిగాయని ఏ ఈ కి సమాచారం ఇవ్వగా మేమేం చేస్తామని చెప్పేసి పై అధికారులకు కంప్లైంట్ చేసుకోవాలని సమాధానం చెపుతున్నారు. తద్వారా ఏడికి సమాచారం ఇవ్వగా నేను కనుక్కుంటాను అక్రమ కనెక్షన్ తీపిస్తామని చెప్పినారు. అయినా ఇంతవరకు సమాచారం ఇవ్వకపోవడం ఆశ్చర్యకరంగా ఉన్నది. స్థానిక లైన్మెన్ శోభన్ అక్రమ కనెక్షన్ వారి ఇళ్ల వద్దనే ఉంటూ తెలియనట్లుగా నటిస్తున్నాడని స్థానిక రైతులు బహిరంగా చర్చిస్తున్నారు.ఇలా వైర్లు అక్రమంగా తీసుకోవడం వలన కొన్ని ప్రాణాలకే ప్రమాదం జరగవచ్చునని స్థానికులు వాపోతున్నారు. ఎలక్ట్రిసిటీ అధికారులు పట్టించుకోవట్లేదు అని స్థానికులు తెలుపుతున్నారు.ద

# మంత్రి కుమారుడికి శుభాకాంక్షలు

## - జక్కంపూడి కిషోర్



తల్లాడ/పిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలంలోని మంత్రి కుమారుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు జరిగాయి.సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో మంగళవారం యుగేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామ అప్పారావు, రాయల రాము, రవి, మొక్క బసవయ్య, జక్కంపూడి రమేష్, పడాల అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం





తల్లాడ/పిబ్రవరి4 (జర్నలిస్ట్ వార్త): తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం పాత పినపాక జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం వితరణ. ఈ కార్యక్రమం చేపట్టారు. అధ్యక్షులు మాట్లాడుతూ పాత పినపాక జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు స్టడీ అవర్లో మంచిగా చదువుకోవాలని వారికి అల్పాహారం గాను ఆర్థిక సహాయం నంబూరు మోహన్ రావు , అందజేయటం జరిగింది వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తు మీరందరూ మంచిగా చదువుకోవాలని కోరుచున్నాను అన్నారు..ఈ కార్యక్రమంలో డిస్టిక్ జీఎస్టి కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డిమాట్లాడుతూ ఈ స్కూల్లో చాలామంది పేద విద్యార్థులు ఉన్నారు వారికి చదువుకునే టైంలో విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం స్పాన్సర్ చేయటం మంచి కార్యక్రమం తల్లాడ క్లబ్ వారు ఇప్పటివరకు 13 సంవత్సరాల నుంచి మండలంలోవిద్యార్థిని విద్యార్థులకు అల్పాహారానికి ఆర్థిక సహాయం చేస్తున్నారు. మన్నీఆదర్శంగా తీసుకొని గవర్నమెంట్ విద్యాశాఖ పిల్లలకి అల్పాహారం తర్వాత నెలలో అందిస్తుంది. మన తల్లాడ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటు మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డి సి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సెక్రటరీ కిటికీ వెంకటేశ్వరరావు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, హెచ్ఎం ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యధాతథంగా పాతపన్ను విధానం

## రద్దు చేసే ఆలోచన లేదన్ననిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ,పిబ్రవరి4 (జర్నలిస్ట్ వార్త): యధాతథంగా పాతపన్ను విధానం ఉంటుందని, దానిని రద్దు చేసే ఆలోచన లేదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం నేపథ్యంలో దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇండియాటుడే- బిజినెస్‌టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా దీనిపై మాట్లాడారు. 'పన్ను చెల్లింపుదారులందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?' అంటూ ఎదురైన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదన్నారు. పన్ను ఫైలింగ్ విధానం సరళంగా ఉండాలనే ఉద్దేశంతో కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. కొత్తగా తీసుకురాబోయే ఆదాయపు పన్ను చట్టం గురించి కూడా ఈ సందర్భంగా ప్రస్తావన వచ్చింది. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో అనేక మార్పులు, చేర్పులతో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ప్రవేశపెట్టబోయే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అవిర్భావ దినోత్సవం

## - ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ/ఫిబ్రవరి 4(జర్నలిస్ట్ వార్త): మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్థాయిలో అభివృద్ధిని సాధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హసన్ పర్తి లోని టిటిడిసిలో డిఆర్డిఏ, ఎంపీడీఓలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సమావేశమైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ అవసరాలను గుర్తించి, ప్రాధాన్యత గల పనులు చేపట్టడం ద్వారా గ్రామ అవసరాలతో పాటు గ్రామ అభివృద్ధి సాధించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఇటీవల నిర్వహించిన ఆత్మీయ భరోసా సర్వే కార్యక్రమం తక్కువ సమయంలో లక్ష్యాన్ని పూర్తి చేయడం, అందుకు సహకరించిన ప్రతీ ఒక్క ఉద్యోగికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సంవత్సరం 2.91




లక్షల పని దినాలను అధిగ మించి, ఉపాధి హామీ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. తక్కువ సమయం ఉన్నందున గ్రామాలలోని ప్రాధాన్యత అంశాలు పరిగణంలోకి తీసుకుని, కిచెన్ షెడ్, ప్లాంటేషన్, మరుగుదొడ్ల నిర్మాణం మొదలగు వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇతర పథకాల



కంటే గ్రామ అభివృద్ధి ఎక్కువ సాధించుకోవడం జరుగుతుందని తెలిపారు. అందుకు ఉపాధి హామీ పథకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి మేన శ్రీను, అడిషనల్ పిడి శ్రీనివాస్, ఎంపీడీఓలు, ఏపీఓలు, ఈసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు

తల్లాడ/పిబ్రవరి4(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు మంగళవారం బిల్లుపాడు గ్రామంలో జక్కంపూడి కిషోర్ ,ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్లుపాడు నాయకులు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు నేనున్నానని అండగా భరోసా కల్పించిన వ్యక్తి యుగంధర్ అన్నారు. తండ్రి చూపిన బాటని ఎంచుకొని తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన కార్యక్రమాలకి దగ్గర ఉండి చూసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు



అందిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యువతరం కాంగ్రెస్ పార్టీలో తుమ్మల యుగంధర్ కి ఎంతో మంచి పేరు ఉందని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్, జక్కంపూడి చంద్రశేఖర్, సామినేని



రామప్పరావు, దిరిశాల సత్యనారాయణ, జక్కంపూడి రమేష్, బిగ్ నాగుల మీరా, బిల్లుపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, అభిమాన కార్యకర్తల పాల్గొనడం జరిగింది.

# బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి

**-దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ -కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి.**
**- బిజెపి మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్.**

రాయపర్తి/ ఫిబ్రవరి4(జర్నలిస్ట్ వార్త): కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు నూనె అనిల్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశ ప్రగతిని మార్చే అద్భుత మైన బడ్జెట్ అని అన్నారు.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మక నిర్ణయం అన్నారు.తెలంగాణ ప్రజలకు వరం ఈ బడ్జెట్ అన్నారు.తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల రూపాయల వరకు ఆదా



చేసుకోవచ్చని అన్నారు.గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్,తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం ఉంటుందని,కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పై విపక్షాలు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సూచించారు.కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్,యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్, బిజెపి మండల నాయకులు నిమ్మల అనిల్, మునావత్ బద్రు,మందపురి రాజు, గారే అశోక్, రాజశేఖర్, సురేష్,రమేష్, వెంకన్న,సందీప్,రసాల రాకేష్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పోరుకి సిద్ధం కావాలి

## - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్



సత్తుపల్లి పట్టణం/ఫిబ్రవరి4(జర్నలిస్ట్ వార్త): పల్లె పోరుకి సిద్ధం కావాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కల్లూరు మండలం,కల్లూరు పట్టణం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామాల వారీగా కాంగ్రెస్ నాయకులు నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో త్వరలో స్థానిక ఎన్నికలు నోటిఫికేషన్ రానున్న సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్నిటిని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తి తెలియజేయాలన్నారు. ప్రతి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అఖండ విజయం తో గెలిపించే బాధ్యత మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు తీసుకుని కలిసి మెలిసి పని చెయ్యాలి అని సూచించారు. ప్రతి పక్ష పార్టీ మాటలు ఎవరు



పట్టించుకోవద్దు అని ఆ పార్టీ పని అయిపొయింది అనాడు, ఈనాడు కేవలం మాటలు గారడీ మాత్రమే అని కాంగ్రెస్ శ్రేణులకు తెలిపారు . ఎన్ని ఇబ్బందులు ఉన్న ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలు తో పాటు ఇవ్వని హామీలు కూడా తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించింది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలే ఈనాడు మీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపిస్తాయి అని కాంగ్రెస్ శ్రేణులకు తెలియజేశారు.డాక్టర్ మట్టా దయానంద్. ఎటువంటి గ్రూపులు లేకుండా అందరు కలిసి కట్టుగా కాంగ్రెస్ అభ్యర్థి ని ఎన్నుకొని గెలిపించాలి అని కోరారు.మీ గ్రామ అభివృద్ధి మీ చేతుల్లో వుంది అని పలు సూచనలు, సలహాలు అందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. ఈ కార్యక్రమం లో కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.